1 St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF PEN

సంపుటి : 03 సంచిక : 158
సోమవారం 15 జూన్ 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

## పశ్చిమాసియా సంక్షోభంలోనూ దేశం ప్రగతి పథంలో: నిర్మలా సీతారామన్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూన్ 14)

దేశ ఆర్థిక వ్యవస్థ, కుటుంబాల సంక్షేమం విషయంలో తాము చూపిస్తున్న శ్రద్ధను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గుర్తించలేకపోతున్నారని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఆయన లోక్‌సభలో మాట్లాడిన ప్రతిసారీ కేవలం విమర్శలకే పరిమితమవుతారని వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ, కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకునే క్రమంలో.. దేశం సాధించిన విజయాలను ఆయన తక్కువ చేసి చూపిస్తున్నారని ధ్వజమెత్తారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో వికసిత్ భారత్ సంకల్ప సమావేశంలో కేంద్రమంత్రి పాల్గొని ఈమేరకు ప్రసంగించారు. ▶మిగతా 2లో

## వీరప్పన్ విషయంలో ఏదో ఒకటి చేయాలన్నారు

### కష్టం కర్ణాటకదైతే పేరు జయలలితకు వెళ్లింది
### నాటి కేంద్ర మంత్రి ఆడ్వాణీతో సంభాషణను గుర్తు చేసుకున్న ఖర్గే



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూన్ 14)

ఈనాడు, దిల్లీ: గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్‌ను పట్టుకునే విషయంలో మీరు ఏదో ఒకటి చేయండి... అరబ్ దేశాలకు వెళ్తే మీరు ఒక ధాకూను పట్టుకోలేకపోతున్నారా.. అని అడుగుతున్నారని నాటి కేంద్ర హోం మంత్రి ఎల్‌కే ఆడ్వాణీ కర్ణాటక హోం మంత్రిగా ఉన్న తనతో అన్నట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వెల్లడించారు. తీరా తాము కష్టపడి పట్టుకుంటే ఆ పేరు జయలలితకు పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీనియర్ న్యాయవాది, రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ 'దిల్‌సే విత్ కపిల్ సిబల్' పేరుతో నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో ఆయన మాట్లాడారు. 'నేను కర్ణాటక హోం మంత్రిగా ఉన్నప్పుడు స్మగ్లర్ వీరప్పన్‌ను ▶మిగతా 2లో



# పడవ ప్రమాదంపై చంద్రబాబు దిగ్భ్రాంతి...

## రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటన

- పల్నాడు జిల్లాలో కృష్ణా నదిలో పడవ బోల్తా
- ప్రమాదంలో నలుగురు మృతి, ఆరుగురు సురక్షితం
- మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం ప్రకటించిన ప్రభుత్వం
- సంఘటనపై ఉన్నత స్థాయి విచారణకు సీఎం చంద్రబాబు ఆదేశం

2

## భారత డీఎన్ఏలోనే ఇన్నోవేషన్ ఉంది ప్రధాని మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూన్ 14)

భారత డీఎన్ఏలోనే ఇన్నోవేషన్ ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా నీస్ నగరంలో నిర్వహించిన 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సుస్థిర భవిష్యత్తు, ప్రపంచం మేలు కోసం భారత్ ఆవిష్కరణలు చేస్తోందన్నారు. తమ దేశానికి చెందిన యువ ఆవిష్కర్తలు సమస్త మానవాళికి ప్రయోజనాలు చేకూర్చే పరిష్కారాలను కనుగొంటున్నారని తెలిపారు.

"కృత్రిమ మేధ రంగంలో భారత్‌కు అపారమైన సామర్థ్యం ఉంది. మేం చేపట్టిన 'సంస్కరణల ఎక్స్‌ప్రెస్' ఆగదు.. అది నిరంతరం సాగుతూనే ఉంటుంది. మా దేశంలో 2 లక్షలకు పైగా స్టార్టప్‌లున్నాయి. ఇవి దేశంతోపాటు ప్రపంచ ▶మిగతా 2లో

## మా ఫేస్‌బుక్ పేజీని బ్లాక్ చేశారు... కూటమి ప్రభుత్వంపై జగన్ ఆగ్రహం

- సోషల్ మీడియాలో కనిపించని వైసీపీ అధికారిక ఫేస్‌బుక్ పేజీ - చంద్రబాబు ప్రభుత్వంపై జగన్ తీవ్ర ఆరోపణలు
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే ఈ చర్యలన్న జగన్ - పేజీని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్
- న్యాయపరంగా పోరాడతామని స్పష్టీకరణ



2

## లిక్కర్ స్కామ్‌లో సూత్రధారి జగనే మంత్రి డోలా తీవ్ర ఆరోపణలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 14)

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో అసలు సూత్రధారి, ప్రధాన లబ్ధిదారుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని రాష్ట్ర మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి సంచలన ఆరోపణలు చేశారు. జగన్ వ్యక్తిగత సహాయకుడు (పీఏ) కేఎన్ఆర్ వందల కోట్లు కొల్లగొట్టారంటే, ఇక జగన్ ప్రమేయం ఏ స్థాయిలో ఉంటుందో అర్థం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా వాసుదేవ రెడ్డిని నియమించి, ఆ సంస్థ ద్వారా సుమారు రూ.3,500 కోట్లు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో ▶మిగతా 2లో

# అమరావతి పనులు ఆగలేదు.. జోరుగా సాగుతున్నాయి

- అమరావతి రాజధాని పనులు శరవేగంగా జరుగుతున్నాయన్న మంత్రి
- పనులపై జరుగుతున్న విష ప్రచారాన్ని ఆపాలని హితవు
- వర్షం వస్తే పనులు ఆగిపోతాయన్న వార్తలను ఖండించిన లోకేశ్
- పనుల పురోగతిని చూపిస్తూ 'ఎక్స్' వేదికగా వీడియో విడుదల



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 14)

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు శరవేగంగా, ఎక్కడా విరామం లేకుండా కొనసాగుతున్నాయని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. రాజధాని పనులు ఆగిపోయాయని, చిన్న వర్షానికే మునిగిపోతోందని కొందరు చేస్తున్న విష ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు నిర్మాణ పనుల పురోగతిని చూపిస్తూ ఆయన తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో ఒక వీడియోను పోస్ట్ చేశారు."అమరావతిలో పనులు ఏమాత్రం ఆగడం లేదు. వర్షం కురిస్తే మునిగిపోయిందంటూ కొందరు ప్రచారం చేస్తున్నారు. కానీ, నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. రాజధానిలో ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, హైకోర్టు, ప్రధాన రహదారులు, రిజర్వాయర్ల పనులు వేగంగా జరుగుతున్నాయి. వీటితో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం నిర్మిస్తున్న టవర్లు, మంత్రుల బంగ్లాల నిర్మాణాలు కూడా చురుగ్గా సాగుతున్నాయి. ఇకనైనా విష ప్రచారాన్ని ఆపండి" ▶మిగతా 2లో

## గత ఐదేళ్ల వైకాపా పాలనలో రాష్ట్రాన్ని పట్టించుకోలేదు: మంత్రి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 14)

వైకాపా ప్రభుత్వం గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని పట్టించుకోలేదని మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. ఆదివారం యలమంచిలి మండలం మేడపాడులో నూతన ఆసుపత్రి భవనం ప్రారంభోత్సవంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. గొడ్డలి పార్టీకి ఐదేళ్లు అధికారం ▶మిగతా 2లో

## వైసీపీ హయాంలో సచివాలయ నియామకాల్లో భారీ స్కామ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 14)

వైసీపీ ప్రభుత్వ హయాంలో 2019లో జరిగిన గ్రామ సచివాలయ ఉద్యోగ నియామకాల్లో భారీ అవకతవకలు జరిగాయని ఆంధ్రప్రదేశ్ జీవ వైవిధ్య మండలి ఛైర్మన్, టీడీపీ నేత నీలాయపాలెం విజయకుమార్ ఆరోపించారు. అర్హులైన నిరుద్యోగ యువతను పక్కనపెట్టి, కేవలం వైసీపీ అనుచరులకే ఉద్యోగాలు కట్టబెట్టారని ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. లక్షలాది మంది అర్హులకు గత ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని పేర్కొన్నారు. ఏపీపీఎస్సీ పరీక్షల విభాగంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగినిగా పనిచేస్తున్న అనితారెడ్డి అనే మహిళ, పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-5 పరీక్షలో ▶మిగతా 2లో

## శిశు మరణాలను తగ్గించడమే లక్ష్యం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 14)

రాష్ట్రంలో వైద్య ఆరోగ్య రంగంలో సమూల మార్పులు తీసుకురావడంతో పాటు శిశు మరణాల సంఖ్య గణనీయంగా తగ్గించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం వడ్డేశ్వరం వద్ద ఉన్న కేఎల్ విశ్వవిద్యాలయంలో ▶మిగతా 2లో

## జగన్‌కు ఉపాధ్యాయులంటే ద్వేషం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 14)

మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఉపాధ్యాయులంటే ద్వేషమని.. అందుకే వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి మండిపడ్డారు. 'నిరుద్యోగ యువతపై గొడ్డలి వేటు.. గొడ్డలి పార్టీ ఉద్యోగాలు ఇవ్వలేదు.. తెదేపా ఇస్తే ఓర్వలేదు' పేరిట శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ సంఘాల నేతలతో పాటు పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన 600 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. చిరంజీవి మాట్లాడుతూ.. 2025-డీఎస్సీని సీబీటీ పద్ధతిలో నిర్వహిస్తే పేపర్ లీకైందంటూ ▶ 2లో

# 2019-24 అరాచక పాలన, గొడ్డలి పాలన చేసింది వైసిపి పార్టీ

## 2024 నుండి ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణం కోసం యజ్ఞంలా పని చేస్తుంది కూటమి ప్రభుత్వం యాగంటి మల్లికార్జున రావు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 14)

రెండేళ్లలోనే ప్రజల నమ్మకాన్ని 100% నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు అన్నారు. శనివారం మాచర్లలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ వైసీపీ 5 ఏళ్ల విధ్వంసాన్ని, కూటమి 24 నెలల అభివృద్ధిని ప్రజల ముందు ఉంచాలని యాగంటి మల్లికార్జున రావు అన్నారు యాగంటి మాట్లాడుతూ 2019-2024 వైసీపీ అరాచక పాలన చీకటి అధ్యాయం, అమరావతి హత్య. 3 రాజధానుల పేరుతో రాజధాని లేకుండా చేశారు. 33 వేల ఎకరాల భూములిచ్చిన రైతులను 5 ఏళ్లు రోడ్డున పడేశారు. సింగపూర్, జపాన్ కంపెనీలు వైసిపి పార్టీ అరాచకాన్ని చూసి పారిపోయాయి.

**పోలవరం సర్వనాశనం :**

72% పూర్తైన ప్రాజెక్టును దయాఫ్రం వాల్ దెబ్బతినేలా చేసి 5 ఏళ్లు ఆపేశారు. రివర్స్ టెండరింగ్ పేరుతో కాంట్రాక్టర్‌ను మార్చి 2000 కోట్లు దోచుకున్నారు.

**పరిశ్రమలు తరిమికొట్టారు :**

అమర్ రాజా, లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, రిలయన్స్, అదానీ డేటా సెంటర్ - అన్నీ పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. జాబ్ క్యాలెండర్ లేదు, యువత గంజాయి మత్తులో చిత్తైంది.

**అప్పులు - దోపిడీ :**

రూ.13 లక్షల కోట్ల అప్పు చేశారు. ప్రతి తలపై రూ.2.5 లక్షల అప్పు పెట్టారు. కరెంట్ చార్జీలు 9 సార్లు పెంచి పేదోడి నడ్డి విరిచారు. ఇసుక, మైనింగ్, లిక్కర్ మాఫియా రాజ్యమేలింది. వెలుగొండ ప్రాజెక్ట్ ప్రకాశం జిల్లా దాహార్తి తీర్చే ప్రాజెక్టును పట్టించుకోలేదు... టన్నెల్ పనులు పూర్తి చేయకుండా జగన్మోహన్ రెడ్డి ఓపెన్ చేశాడు అని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెలుగొండ ప్రాజెక్టుని యుద్ధ ప్రాతి పధకంగా పనులు చేస్తూ వచ్చే రెండు,మూడు నెలల్లోనే వెలు గొండ ప్రాజెక్టు టన్నెల్-1 పూర్తి, టన్నెల్-2 పనులు 93%. పూర్తి చేయడం జరిగిందని 2026 ఖరీఫ్‌కి వెలుగొండ ప్రాజెక్టు ద్వారా ప్రకాశం జిల్లాకి నీరు అందించడం జరుగుతుందని వెల్లడించారు.

# ఘనంగా ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 14)

కంభం ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పుట్టినరోజు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కంభం మండల అధ్యక్షులు గొంగటి చెన్నారెడ్డి, వైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి నెమలిదిన్నె చెన్నారెడ్డి, ఖాసీంవలి (జగన్), కంభం మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

# పశ్చిమాసియా సంక్షోభంలోనూ దేశం ప్రగతి పథంలో: నిర్మలా సీతారామన్

"భారీ విపత్తు ముంచుకొస్తోందని, రాబోయే కొద్ది వారాల్లో అంతా కుప్పకూలిపోతుందని రాహుల్ గాంధీ తరచూ అంటుంటారు. ఆయన చెబుతున్నట్లుగా దేశంలో ఎటువంటి సంక్షోభం లేదు. ఆర్థిక వ్యవస్థ ఏటికేడు అత్యంత వేగంగా వృద్ధి చెందుతోంది. జీడీపీ గణాంకాలూ దీనిని సూచిస్తున్నాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి కూడా ఇదే విషయాన్ని పేర్కొంది. అయినప్పటికీ.. భారత్ సంక్షోభంలో ఉందని ప్రజల్లో తప్పుడు అభిప్రాయం కలిగించేందుకు యత్నిస్తున్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలోనూ దేశం ప్రగతి పథంలో సాగుతోంది. ఇంధన సరఫరాలు నిరంతరాయంగా కొనసాగేలా ప్రధాని మోదీ చర్యలు తీసుకున్నారు.

# వీరప్పన్ విషయంలో ఏదో ఒకటి చేయాలన్నారు

పట్టుకోవడానికి చాలా కష్టపడ్డాం. కావేరీ ఇవతలకు వచ్చిన అతణ్ని అరెస్టు చేయడానికి మేం ఎప్పుడు ప్రయత్నించినా తమిళనాడులోకి పారిపోయేవాడు. వీరప్పన్‌ను పట్టుకోవడానికి అడ్వాణీ నాకు చాలా సహకారం అందించారు. ఎట్టకేలకు కర్ణాటక భూభాగంలో మేం పట్టుకున్నాం. అయితే అతను తమిళనాడువైపు దూకేశాడు. ఆ విషయాన్ని వారు వెంటనే జయలలితకు చెప్పడం, ఆమె ప్రకటన చేయడంతో వారికి ఖ్యాతి లభించింది. కష్టం మాదైతే పేరు వారికి వచ్చింది' అని వాపోయారు. రజాకార్ల చేతిలో తల్లి, సహోదరుల సజీవ దహనం: తాను ఆరేళ్ల పిల్లవాడిగా ఉన్నప్పుడు ఊర్లో తాముంటున్న ఇంటికి రజాకార్లు నిప్పుపెట్టినట్లు ఖర్గే వెల్లడించారు. 'అప్పట్లో రజాకార్లు గ్రామాల్లోకి చొరబడి కనిపించిన ఇళ్లకు అగ్గిపెట్టేవారు. మా ఇల్లు రోడ్డుకు సమీపంలో ఉండటంతో దానికి నిప్పుపెట్టారు. మంటల్లో మా అమ్మ, సోదరుడు, సోదరి, చిన్నాన్న సజీవ దహనమయ్యారు. ఆరేళ్ల పిల్లాడిగా ఉన్న నేను ఊర్లో బయట పిల్లలతో ఆడుకుంటుండటంతో బతికిపోయాను. ఆ రాత్రి నాన్న, నేను సమీపంలోని అడవిలోకి వెళ్లి తలదాచుకున్నాం. నెలరోజులు అక్కడే గడిపాం' అని ఖర్గే గుర్తు చేసుకున్నారు.

# గత ఐదేళ్ల వైకాపా పాలనలో రాష్ట్రాన్ని పట్టించుకోలేదు: మంత్రి

ఇస్తే తాడేపల్లిలో జగన్, నియోజకవర్గాల్లో ఆ పార్టీ నేతలు మొద్దు నిద్రపోయారని ఎద్దేవా చేశారు. ఇప్పటికీ ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ఆ పార్టీ నేతలకు రావడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు.

# లిక్కర్ స్కామ్‌లో సూత్రధారి జగనే మంత్రి డోలా తీవ్ర ఆరోపణలు

సరఫరా చేసిన 'జె-బ్రాండ్' మద్యంలో దేశంలో మరెక్కడా లేని విధంగా అత్యంత ప్రమాదకరమైన రసాయనాలు ఉన్నాయని విమర్శించారు. ఈ కుంభకోణంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు, మిథున్ రెడ్డి వంటి వైసీపీ నేతలు ఈడీ విచారణను ఎదుర్కోక తప్పదని డోలా స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ మద్యం కుంభకోణంపై కేంద్ర ఏజెన్సీలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) కూడా విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. ఇటీవల జగన్ మాజీ పీఏ కేఎన్ఆర్ నివాసంలో సిట్ అధికారులు సోదాలు నిర్వహించిన నేపథ్యంలో, మంత్రి డోలా చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# జగన్‌కు ఉపాధ్యాయులంటే ద్వేషం

వైకాపా నేతలు పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆ పార్టీ హయాంలో ఉపాధ్యాయులకు మద్యం దుకాణాల వద్ద విధులు వేసిన విషయాన్ని ఎవరూ మరిచిపోలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు చూసుకుంటే 15 సార్లు డీఎస్సీ నోటిఫికేషన్లు వస్తే.. అందులో 11 నోటిఫికేషన్లు తెదేపా హయాంలో ఇచ్చినవేనని గుర్తుచేశారు. వైకాపా నేతలు చేసే వ్యాఖ్యలను గట్టిగా తిప్పికొట్టాలని ఎమ్మెల్సీ సూచించారు.

# శిశు మరణాలను తగ్గించడమే లక్ష్యం

17వ వార్షిక జాతీయ నియోనాటాలజీ కాన్ఫరెన్స్ (ఐఏపీ నియోకాన్ - 2026) శనివారం జరిగింది. మంత్రి మాట్లాడుతూ రెండేళ్లలో శిశు మరణాల రేటును 46.80 శాతం నుంచి 36కు, నవజాత శిశు మరణాల రేటును 19 శాతం నుంచి 17కు తగ్గించామని తెలిపారు. రాష్ట్రంలో గతంలో 62 ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ కేంద్రాలు ఉండేవని, కూటమి ప్రభుత్వం వచ్చాక మరో 8 ఏర్పాటు చేశామని వివరించారు. వీటితోపాటు 5 నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు, 162 నవజాత శిశు స్థిరీకరణ కేంద్రాలు పని చేస్తున్నాయన్నారు. గత ఏడాది ఆయా కేంద్రాల ద్వారా 74 వేల మంది నవజాత శిశువుల ప్రాణాలు కాపాడినట్లు వెల్లడించారు. టీబీ, క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించే పరికరాలను గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా పరిశీలిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో డీఎంఈ విష్ణువర్ధన్, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో సచివాలయ నియామకాల్లో భారీ స్కామ్

150 మార్కులకు గాను 112.5 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు ఎలా సాధించారని ఆయన ప్రశ్నించారు. అలాగే, ఆర్ట్స్, సైన్స్ రెండు విభాగాల్లోనూ టాపర్‌గా నిలిచిన దొడ్డ వెంకటరెడ్డికి, ఏపీపీఎస్సీలోని ఓ ఉన్నతాధికారితో ఉన్న సంబంధం ఏమిటని నిలదీశారు. గతంలో 90 శాతం ఉద్యోగాలు తమ కార్యకర్తలకే ఇచ్చామని విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలను విజయకుమార్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ వ్యాఖ్యలే అప్పటి వాస్తవ పరిస్థితికి అద్దం పడుతున్నాయని అన్నారు. పారదర్శకత గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నేతలకు లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్న డీఎస్సీ నియామకాలపై వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి రాజకీయ లబ్ధి కోసం నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వంపై బురద జల్లడం మానుకోవాలని వైసీపీ నేతలకు ఆయన హితవు పలికారు.

# అమరావతి పనులు ఆగలేదు.. జోరుగా సాగుతున్నాయి

అని చెప్పిన ఓ వీడియోను మంత్రి లోకేశ్ 'ఎక్స్' ద్వారా పంచుకున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను వీడియో రూపంలో ప్రజల ముందు ఉంచి, అమరావతిపై జరుగుతున్న దుష్ప్రచారానికి మంత్రి లోకేశ్ గట్టిగా బదులిచ్చారు.

# పడవ ప్రమాదంపై చంద్రబాబు దిగ్భ్రాంతి...

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 14)

పల్నాడు జిల్లా కోనూరు సమీపంలో కృష్ణా నదిలో పడవ బోల్తా పడి నలుగురు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం సింగపూర్ పర్యటనలో ఉన్న ఆయన, ఈ దుర్ఘటన గురించి తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో ఫోన్‌లో సమీక్ష నిర్వహించారు. మృతుల కుటుంబాలకు తక్షణ సహాయంగా రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఈ ప్రమాదంపై రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ అధికారులతో కూడిన బృందంతో పూర్తి స్థాయి విచారణ జరిపించాలని సీఎం ఆదేశించారు. సహాయక చర్యలు, తదుపరి కార్యక్రమాలను పర్యవేక్షించే బాధ్యతను విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్ ప్రఖర్ జైన్, సమాచార శాఖ డైరెక్టర్ విశ్వనాథ్, జిల్లా కలెక్టర్‌కు అప్పగించారు. పడవలో ప్రయాణిస్తున్న మిగతా ఆరుగురు సురక్షితంగా ఉన్నారని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను గుర్తించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

## మా ఫేస్‌బుక్ పేజీని బ్లాక్ చేశారు...

# కూటమి ప్రభుత్వంపై జగన్ ఆగ్రహం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 14)

వైసీపీ అధినేత జగన్ ఏపీ కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తమ పార్టీ అధికారిక ఫేస్‌బుక్ పేజీని భారతదేశంలో కనిపించకుండా చేశారని, ఇది ప్రతిపక్షాల గొంతు నొక్కే చర్యేనని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే కక్షపూరితంగా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ ఏడాది ప్రారంభంలో తమ పార్టీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను తొలగించారని, ఇప్పుడు ఫేస్‌బుక్ పేజీని లక్ష్యంగా చేసుకున్నారని జగన్ ఒక ప్రకటనలో తెలిపారు. "ఇది కేవలం వైసీపీపై జరిగిన దాడి కాదు. ప్రజాస్వామ్య విలువలు, భావప్రకటనా స్వేచ్ఛపై జరిగిన దాడి" అని ఆయన పేర్కొన్నారు. ఇలా ప్రతిపక్ష పార్టీ అధికారిక ఖాతాలను నిలిపివేయడం ప్రమాదకరమని, ఇది పూర్తిగా అప్రజాస్వామికమని అన్నారు.

అమరావతి రాజధాని ఖర్చులు, డీఎస్సీ ప్రక్రియలో అవకతవకలు, టీటీడీ నెయ్యి టెండర్లు వంటి అంశాలపై ఆధారాలతో సహా అవినీతిని బయటపెడుతుండటంతోనే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు దిగుతోందని జగన్ ఆరోపించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలపై న్యాయపరంగా, రాజ్యాంగబద్ధంగా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు. బెదిరింపులు, సెన్సార్‌షిప్‌తో తమ గొంతును అణచివేయలేరని, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడంలో వెనక్కి తగ్గేది లేదని తేల్చి చెప్పారు.

# భారత డీఎన్‌ఏలోనే ఇన్నోవేషన్ ఉంది ప్రధాని మోదీ

ఆర్థిక వ్యవస్థకూ బలాన్నిస్తున్నాయి. మా దేశం ఆవిష్కరణలను వినియోగించుకునే దేశం మాత్రమే కాదు.. ఆ రంగానికి సహకారం అందించేదిగానూ ఆవిర్భవించింది" అని మోదీ పేర్కొన్నారు.

**అమెరికా కోసం ఇరాన్ ప్రమాదకర ఉచ్చు!**


ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ మాట్లాడుతూ.. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రశంసించారు. తమ దేశం కూడా వివిధ రంగాల్లో ఇందులో భాగస్వామిగా ఉందన్నారు. భారత్‌ను 'ఆవిష్కరణల దేశం'గా పేర్కొన్నారు. ఏఐ, వాతావరణ మార్పుల వంటి కీలక రంగాల్లో ఇరుదేశాల మధ్య దృఢమైన భాగస్వామ్యం ఉందని చెప్పారు. పౌర అణుశక్తి రంగంలో ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించుకోవడానికి ఆస్కారం ఉందన్నారు.

# పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన యువ నేత కందుల విగ్నేష్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జూన్ 14)

పేదలు అనారోగ్యాలతో బాధపడుతూ ఆసుపత్రులలో వైద్య ఖర్చులకు డబ్బులు చెల్లించలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యుద్ధ ప్రాతిపదికన పేదల ప్రాణాలను కాపాడేందుకు వారి వైద్య ఖర్చు నిమిత్తం రోగులకు సహాయం చేసేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక వెసలుబాటును కలిగిస్తున్న వైనం పాఠకులకు తెలిసిన విషయమే. అందులో భాగంగా ఆదివారం మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్‌రెడ్డి మండలంలోని తర్లుపాడు గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ సుభానికి రూ.91,030,జె రమణచారికి రూ.1,01,037, మేకలవారిపల్లి గ్రామానికి చెందిన గురు శంకర్‌కు రూ.86,795లు, తాడివారిపల్లి గ్రామానికి చెందిన ధారా లక్ష్మణ్‌కు రూ.39,162లు కలుజువ్వలపాడు గ్రామానికి చెందిన మండల పాటి మౌనికకు రూ.24,100లు, గానుగపెంట గ్రామానికి చెందిన సయ్యద్ నాగూర్‌కు రూ.46,000లు, పోతలపాడు గ్రామానికి చెందిన రాచకొండ అంకమ్మకు రూ.13,084 లు, తుమ్మలచెరువు గ్రామానికి చెందిన షేక్ చాంద్ కి రూ.23,400లు, మొత్తం రూ.4,24,608ల చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, గోపీనాథ్ చౌదరి, ఈర్ల వెంకటయ్య, కోలగట్ల కాశీశ్వరరెడ్డి, ఏరువ వెంకటరెడ్డి, కాలంగి శ్రీనివాసులు, మేకల వెంకట్, కుందూరు చిన్న కాశిరెడ్డి, గోసు వెంకటేశ్వర్లు, ఎస్ కె బాషా ఆర్మీ, షేక్ చిన్న ఖాసీం వలి, దొడ్డ సుబ్బారెడ్డి, ఈర్ల శ్రీనివాసులు, కూరగాయల కాసుమిలి, ఎస్‌కె బాషా, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# బందిపోట్ల పాలనను అంతమొందిస్తే నిరసనలా ?

## రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 14)

ప్రజా ప్రభుత్వ ఏర్పాటు ఉద్దేశించి వైసీపీ నాయకులు వెన్నుపోటు దినంగా జరుపుకోవటం సిగ్గుచేటు అని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్ అన్నారు. అనంతరం ఆయన మాచర్లలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయిన సందర్భంగా రాష్ట్ర ప్రజలు సంబరాలు చేసుకుంటుంటే, ప్రజలు సంతోషంగా ఉంటే తట్టుకోలేక వైసీపీ నాయకులు వెన్నుపోటు దినంగా జరుపుకోవటం ప్రజా విజయాన్ని అవమానించటమేనని చెప్పారు. మాచర్ల నియోజకవర్గంలో అరాచకాలకు, అక్రమాలకు, రౌడీయిజాలకు అడ్డాగా మార్చిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నిరసనల పేరుతో ప్రశాంతంగా ఉన్న ప్రజలను రెచ్చగొట్టి శాంతిభద్రతలకు అంతరాయం కలిగే విధంగా ధర్నాలు చేయటం ఏంటని అన్నారు. మాచర్ల ఎమ్మెల్యేగా జూలకంటి బ్రహ్మానందరెడ్డి గెలుపొందిన తరువాత డబల్ ఇంజన్ వేగంతో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలను నమ్మించి మోసం చేసి జగన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో రాక్షసుల పాలన, రాజారెడ్డి రాజ్యాంగం నడిపారు అన్నారు. సొంత బాబాయి పై గొడ్డలి వేటువేసి, సొంత చెల్లిని, తల్లిని కూడా బజారుకి ఈడ్చారన్న విషయం ప్రజలకు తెలుసన్నారు. మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన జగన్ నోటిఫికేషన్ ఇవ్వకపోగా టీచర్ లను బార్ షాపుల దగ్గర కాపలా పెట్టీ ఘోరంగా అవమానించారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో మెగా డీఎస్సీలో ఉద్యోగం పొందిన వారిని సైతం దారుణంగా అవమానిస్తున్నారని ఘాటుగా స్పందించారు. మీరు ఎన్ని ధర్నాలు, నిరసనలు చేసిన గతంలో మీరు చేసిన అరాచకాలు ప్రజలు మర్చిపోరని, మరలా స్థానిక సంస్థలలో, 2029 ఎలక్షన్లలో కూటమి ప్రభుత్వం ఘనవిజయం సాధిస్తుందని జోశ్యం చెప్పారు.




ప్రకాశం

మార్కాపురం

బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
15.06.26 సోమవారం




# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

## జిల్లా కలెక్టర్ విజయ సునీత

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూన్ 14)**

ప్రతి రోజు యోగ సాధన చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత తెలిపారు. మార్కాపురం పట్టణంలోని మార్కెట్ యార్డులో ఆదివారం నిర్వహించిన థిమాటిక్ యోగ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు, విద్యార్థులు, పట్టణ ప్రజలతోపాటు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ముందుగా యోగ గురువులు చెప్పిన విధంగా గంటపాటు ఆసనాలు చేసి స్వాంతన పొందారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వానికి యోగ అద్భుత సాధనమన్నారు. ప్రతి ఒక్కరూ యోగ ప్రాముఖ్యతను తెలుసుకొని నిరంతరం సాధన చేయాలని సూచించారు. యోగాతో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ప్రజలందరూ దీన్ని పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన ఆరోగ్యాన్ని, ఆయుష్షును పెంచుకునేందుకు ప్రతిరోజు గంటపాటు ఇంట్లో సాధన (తరువాయి 4లో...)






# 27న మార్కాపురం జిల్లాకు సిఎం చంద్రబాబునాయుడు

### కృష్ణంశెట్టి పల్లె గ్రామంలో జరగనున్న ముఖ్యమంత్రి సభకు స్థల పరిశీలన చేసిన కలెక్టర్, జిల్లా యంత్రాంగం





**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 14)**

మార్కాపురం జిల్లా పరిధిలోని గిద్దలూరు మండలం కృష్ణంశెట్టి పల్లె గ్రామంలో ఈ నెల 27వ తేదీన జరగనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లలో భాగంగా జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, జిల్లా యంత్రాంగం సభా స్థలాన్ని ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సభా వేదిక ఏర్పాటు, ప్రజల కోసం కల్పించాల్సిన సౌకర్యాలు, వాహనాల పార్కింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు (తరువాయి 4లో...)

# వైఎస్ఆర్ వెన్నుపోటు రాజకీయాలు హాస్యాస్పదం

## ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 14)**

వైయస్సార్ పార్టీ వెన్నుపోటు రాజకీయాలంటూ చేస్తున్న కార్యక్రమాలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఒంగోలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఒంగోలులోని టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో ఎద్దేవా చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి మరచి, ప్రజలను నిలువునా వెన్నుపోటు పొడిచారన్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధం అంటూ, ప్రజల సొమ్ము దోచుకొని నేడు లిక్కర్ కేసులలో వైసీపీ నేతలు జైలుకు వెళ్తున్నారని ఎద్దేవా చేశారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తికాకుండానే జాతికి అంకితం చేసిన ఘనత జగన్ కి దక్కుతుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వ హయాంలో పెనుగొండ ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తవుతున్నాయన్నారు. నిర్వాసితుల కోసం రూ.1000కోట్లు కేటాయించి ముంపు ప్రాంత వాసులను గ్రామాలు ఖాళీ చేయించడం జరిగిందన్నారు. మార్కాపురం, నెల్లూరు జిల్లా వాసులకు సాగునీరు, తాగునీరు అందించడమే లక్ష్యంగా వెలుగొండ ప్రాజెక్టు పనులను త్వరితగతిని (తరువాయి 4లో...)




# క్రీడలతో మానసిక ఉల్లాసం

## ఎన్టీఆర్ టెన్నిస్ క్రికెట్ బాల్ మెగా టోర్నమెంటు విజేతలకు బహుమతులు అందించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 14)**



క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. గత రెండు వారాలకు పైగా పైగా పట్టణంలోని పొదిలి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఎన్టీఆర్ మెమోరియల్ మెగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ సాగుతుంది. చివరి రోజు అయిన ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ వీక్షించేందుకు ముఖ్య అతిథిగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ జిల్లా స్థాయి పోటీలో మొదటి విజేతగా నిలిచిన దీక్షిత క్రికెట్ క్లబ్ క్రీడాకారులకు రూ.1 లక్ష రూపాయల బహుమతి గెలుచుకున్నారు. క్రీడా పోటీల నిర్వహకులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి మీగడ ఓబుల్‌రెడ్డి, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డిలు స్పాన్సర్ చేసిన లక్ష రూపాయల బహుమతిని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ (తరువాయి 4లో...)

# కాటేజ్ తాళాలు ఎప్పుడో ఇచ్చాం

- శ్రీశైలం మల్లన్న పేరుతో మా కుటుంబం పై బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్నారు
- దేవాలయాలకు దానాలు ఇవ్వటమే కానీ, దేవుడు సొమ్ము తినే కుటుంబం 'బూచేపల్లి' ది కాదు
- పాలన చేతకాక కూటమి ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతుంది
- గతంలో తిరుమల వెంకన్న స్వామిని, నేడు శివన్న పేర్లను రాజకీయాలలోకి లాగుతున్నారు
- మేము తప్పు చేసి ఉంటే బేషరతుగా శివన్నకు క్షమాపణ చెప్పి, రూ.10 లక్షలు పరిహారం చెల్లిస్తా
- శ్రీశైలం వదంతుల పై దర్శి ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి క్లారిటీ



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 14)**

గత రెండు రోజులుగా మీడియాలో తమ కుటుంబం పై వస్తున్న అసత్య ప్రచారాలు అవాస్తవమని దర్శి ఎమ్మెల్యే, వైసిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి వీడియో ద్వారా ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం మల్లన్న సొమ్మును తాము వాడుకుంటున్నట్లు మీడియాలో వస్తున్న కథనాలను ఆయన ఖండించారు. గతంలో తన తండ్రి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి, తన సోదరులు బూచేపల్లి కమలాకర్ రెడ్డి జ్ఞాపకార్థం శ్రీశైలంలో కొంత స్థలాన్ని కొనుగోలు చేసి, కాటేజీలు నిర్మించడం జరిగిందన్నారు. అయితే ఆలయ అధికారులు తాము ఇప్పటివరకు కాటేజీలు హ్యాండ్ ఓవర్ చేయలేదని, మూడుసార్లు నోటీసులు పంపించినట్లు చెప్పటం అవాస్తమన్నారు. గత ఏడాది ప్రధాని మోడీ శ్రీశైలం వచ్చినప్పుడు కాటేజ్ తాళాలు అధికారుల వద్ద ఉన్నాయని, అలాగే గత శివరాత్రి పండుగ సందర్భంలో కూడా అధికారుల వద్ద ఉన్నాయన్నారు. రెవెన్యూ అధికారులు చిన్నచిన్న మరమ్మత్తులు కూడా చేయించారని పేర్కొన్నారు. మూడు సార్లు రిజిస్టర్ పోస్ట్ ద్వారా తమకు నోటీసులు పంపించినట్లు అధికారులు చెబుతున్నారని, ఇప్పటివరకు తమకు ఒక నోటీసు కూడా రాలేదన్నారు. అదే నిజమైతే పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా అందుకు సంబంధించిన వివరాలు బయటకి తీయాలని, తాము తప్పు చేసి ఉంటే భేషరతుగా శ్రీశైలం మల్లన్నకు క్షమాపణలు చెప్పి, రూ.10 లక్షలు పరిహారం చెల్లిస్తామని పేర్కొన్నారు. బూచేపల్లి కుటుంబం బూచేపల్లి సుబ్బారెడ్డి వెంకాయమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక దేవాలయాలకు ఉదారంగా దానాలు చేస్తుంటామని, తమ తల్లి బూచేపల్లి వెంకాయమ్మ ప్రతి సంవత్సరం అయ్యప్ప మాల ధరించి భక్తులందరికీ అన్నదానం చేస్తుంటామన్నారు. రెండు రోజుల క్రితం జిల్లా వ్యాప్తంగా వెన్నుపోటు పాలనకు రెండేళ్లు పేరుతో వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమాలు విజయవంతం కావడం చూసి ఓర్వలేని కూటమి ప్రభుత్వ పాలకులు డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతూ ఇటువంటి అసత్య ప్రచారాలు చేయటం తగదని హితవు పలికారు. గతంలో తిరుమల వెంకన్న స్వామిని, ఇప్పుడు శ్రీశైలం మల్లన్న స్వామిని తన స్వార్థ రాజకీయాల కోసం వాడుకోవటం సబబు కాదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడిపోవద్దని హితువు పలికారు.

# దారి వివాదమే ప్రాణం తీసింది..



- పథకం ప్రకారం పిలిచి గొడ్డలితో హత్య
- శతకోడు గ్రామ శివారులో జరిగిన హత్య కేసును ఛేదించిన పోలీసులు
- మధ్యవర్తి రవికుమార్‌ను పథకం ప్రకారం పిలిపించి గొడ్డలితో హత్య
- సీఐ అజయ్ కుమార్ బృందాన్ని అభినందించిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు

**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జూన్ 14)**

ఈ నెల 10 మండలంలో జరిగిన హత్య కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు యర్రగొండపాలెం సిఐ అజయ్ కుమార్ తెలిపారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కేసు వివరాలు వెల్లడించారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలానికి చెందిన మొలబంటి రవికుమార్ (52) కొన్నేళ్ల క్రితం శతకోడు గ్రామానికి చెందిన వరికూటి చిన్న పోలిరెడ్డి భూమి విక్రయ వ్యవహారంలో మధ్యవర్తిగా వ్యవహరించాడు. సుమారు 67 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి సంబంధించి జరిగిన ఆర్థిక లావాదేవీలు, అలాగే భూమికి వెళ్లే దారి విషయంలో వివాదాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో రవికుమార్ అన్ని సమస్యలకు కారణమని భావించిన చిన్న పోలిరెడ్డి అతని పై కక్ష పెంచుకున్నాడు. ఈ నెల 10న దారి కొలతల విషయమై మాట్లాడుకోవాలని ఫోన్ చేసి రవికుమార్‌ను శతకోడు గ్రామ శివారుకు రప్పించాడు. అక్కడ ముందుగానే యాకసిరి మల్లయ్యను గొడ్డలితో సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. మధ్యాహ్నం సమయంలో భూమి వద్ద జరిగిన చర్చలో రూ.6 లక్షల డబ్బులు, దారి సమస్య అంశాల పై మరోసారి వాగ్వాదం జరిగింది. అనంతరం రవికుమార్ అక్కడి నుంచి వెళ్లిపోతుండగా నిందితులు అతన్ని వెంబడించారు. ఈ క్రమంలో యాకసిరి మల్లయ్య వద్ద ఉన్న గొడ్డలిని తీసుకున్న చిన్న పోలిరెడ్డి రవికుమార్ పై వెనుక నుంచి దాడి చేశాడు. మెడ పై బలంగా గొడ్డలితో నరకడంతో రవికుమార్ అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందినట్లు సిఐ తెలిపారు. హత్య అనంతరం నిందితులు ఉపయోగించిన గొడ్డలి, ఇతర ఆధారాలను సమీపంలోని చెట్ల (తరువాయి 4లో...)

# క్రీడలతో మానసిక ఉల్లాసం











దేశంలో యువతకు ఎంతో ఉత్సావంతమైన క్రికెట్ పోటీలను పొదిలిలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ద్వితీయ బహుమతి ఎల్లో ఆర్మీ కి టిడిపి రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ స్పాన్సర్ చేసిన రూ.75 వేలు, తృతీయ బహుమతి వివేకానంద కాలేజ్ టీం కు గొట్లగట్టు మాజీ సర్పంచ్ పెరిక సుఖదేవ్ (బూన్) రూ.50 వేలు, నాలుగో బహుమతి ఎన్వైసిసి టీంకు పొదిలి హోటల్ యజమాని మారిశెట్టి సుబ్బారావు బహూకరించిన రూ.25 వేల నగదును కందుల నారాయణరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమాన్ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, నాయకులు షేక్ మౌలాలి, వేంపాటి పోలిరెడ్డి, షేక్ గౌస్, పోపూరి నరేష్, బండారు బాబు, వేల్పుల వెంకట్ యాదవ్, గొల్ల సాయినాథ్, బండా వెంకట సుబ్బారావు, వి ఫర్నిచర్ ఎలక్ట్రానిక్స్ యాజమాన్యం సహకరించగా మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, మండల, పట్టణ టిడిపి అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, ఖుద్దూస్, తానికొండ వెంకట్రావు, కాటూరి శ్రీను, వాకా సుబ్బారెడ్డి, వరికుంట్ల నిరంజన్ కుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.





## 27న మార్కాపురం జిల్లాకు సిఎం చంద్రబాబునాయుడు

ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని, భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు శాఖ ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ వెన్నుపోటు రాజకీయాలు హాస్యాస్పదం

పూర్తిచేసి ప్రారంభించడం జరుగుతుందన్నారు. అందుకోసం ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెలుగొండ ప్రాజెక్టు పై ప్రత్యేక దృష్టి సాధించారని పేర్కొన్నారు. అలాగే జగన్ ప్రభుత్వ హయాం కాలంలో ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వని జగన్ డీఎస్సీ విషయంలో తప్పుడు ప్రచారాలు చేస్తూ యువతను గందరగోళం పరిచేందుకు ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండో డీఎస్సీ కి సన్నద్ధమవుతున్న నేటి తరుణంలో ఇలా తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. తిరుపతి విజయోత్సవ వేడుకలలో కూటమి ప్రభుత్వం ఎమ్మెల్సీలు చర్చలకు రమ్మని ఆహ్వానించిన ఒక వైసీపీ నాయకుడు చర్చకు రాలేదని ఎద్దేవా చేశారు. సొంత మీడియాలో తప్పుడు ప్రచారాలు చేసే వైసిపి చర్చకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.

## దారి వివాదమే ప్రాణం తీసింది..

పొదల్లో దాచిపెట్టి పరారయ్యారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పుల్లలచెరువు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు మార్కాపురం డీఎస్పీ యు నాగరాజు పర్యవేక్షణలో యర్రగొండపాలెం సీఐ అజయ్ కుమార్ నాయకత్వంలో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. సంఘటన స్థల పరిశీలన, సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాల సేకరణతో పాటు పలు కోణాల్లో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుల కదలికలను గుర్తించారు. ఈ నెల 14న పుల్లలచెరువు మండలం ముటుకుల గ్రామ సమీపంలోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ఇటుక బట్టీ సమీపంలో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కేసును వేగంగా ఛేదించిన యర్రగొండపాలెం సీఐ అజయ్ కుమార్, పుల్లలచెరువు ఎస్ఐ సాంబశివరావు, పోలీసు సిబ్బందిని ఎస్పీ హర్షవర్ధన్ రాజు అభినందించారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం





చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. యోగ ద్వారా ప్రతి ఒక్కరు మంచి మార్గంలో పయనించి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి, డీఎస్పీ నాగరాజు, డిఆర్‌డిఎ పీడీ శివ నారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ ఇన్చార్జి అధికారి బాలాజీ నాయక్, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, డిఎల్‌డిఓ బాలు నాయక్, ఇతర అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.







# ఘనంగా అచ్యుత సుబ్బారావు పదవి విరమణ సభ

## వృత్తియే ఆరాధ్య దైవంగా భావించి అంకితభావంతో పనిచేసినప్రతిఉద్యోగికిఅధికారుల, ప్రజల మన్ననలు తప్పవు మార్కాపురం జిల్లా విద్యాశాఖ అధికారి సామ సుబ్బారావు

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జూన్ 14)**

పనియే ఆరాధ్య దైవంగా భావించి, వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసిన ప్రతి ఉద్యోగికి అధికారుల, ప్రజల మన్ననలు ఎల్లవేళలా ఉంటాయని మార్కాపురం జిల్లా విద్యాశాఖ అధికారి సామసుబ్బారావు పేర్కన్నారు. తర్లుపాడు మండల విద్యాశాఖ అధికారి 2గా పనిచేసి గత నెల 31వ తేదీన ఉద్యోగ విరమణచేసిన అచ్యుత సుబ్బారావుకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి అధికారులు, అన్ని పాఠశాలలో ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో శనివారం మండల విద్యాశాఖ అధికారిని డి సుజాత అధ్యక్షతన వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం జిల్లా విద్యాశాఖ అధికారి సామసుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఈఓ సుబ్బారావు మాట్లాడుతూ అచ్యుత సుబ్బారావు ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయులుగా, మండల విద్యాశాఖ అధికారిగా సుమారు 40 సంవత్సరాల పాటు సుధీర్ఘంగా విద్యాసేవలు అందించి అందరి మన్ననలు పొందిన వ్యక్తి అని ఆయనను ప్రశంసించారు. వృత్తి నిర్వహిస్తున్నంత కాలం ఎలాంటి ఒడుదుడుకులకు, ఒత్తిళ్లకు లోను కాకుండా హాయిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి, విద్యారంగానికి మంచి సేవలు అందించారని, ఏ పనిని అప్పుచెప్పినప్పటికీ నూటికి నూరు శాతం పనిని పూర్తి చేస్తాడన్నారు. అచ్యుత సుబ్బారావు అధ్యాత్మిక చింతన, సేవాతత్పరత కలిగిన వ్యక్తి అన్నారు. భవిష్యత్తులో ఆయన పెన్షన్‌కు హాయి, టెన్షన్ కు గుడ్ బై చెప్తూ ఆయన శేష జీవితాన్ని ఆనందమయంగా కొనసాగించాలని ఆయన కొనియాడారు. సభాధ్యక్షులు మండల విద్యాశాఖ అధికారిని దేవరకొండ సుజాత మాట్లాడుతూ అచ్యుత సుబ్బారావు మృదుస్వభావి. మంచి క్రమశిక్షణ, పట్టుదల కలిగిన వారిని, ప్రభుత్వపరంగా ఏ పని అయినప్పటికీ నిబద్ధతతో పని చేస్తాడన్నారు. 2026వ సంవత్సరంలో 10వ తరగతిలో ప్రతి పాఠశాలలో మెరిట్ మార్కులు సాధించిన మండలంలోని 10 పాఠశాలల టాపర్ విద్యార్థులు ఒక్కొక్కరికి రూ.1000లు నగదు బహుమతిగా, జ్ఞాపికను ఆయన అందజేయడం అభినందనీయమన్నారు. అంతే కాక ఆయన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా అచ్యుత సుబ్బారావును సన్మానించడం జరిగింది. అనంతరం మార్కాపురం జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ సుబ్బారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అన్ని యూనియన్ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, యూనియన్ సభ్యులు ఆయన చిరకాల బంధు మిత్ర బృందం, శ్రేయోభిలాషులు, ఆది దంపతులను ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు.









# మినీ స్టేడియంలో జూనియర్స్ విభాగంలో యోగాసన పోటీలు






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 14)**

యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఒంగోలు మినీ స్టేడియంలో జూనియర్స్ విభాగం ( 8 – 18 ఏళ్లు) లో యోగాసన పోటీలు జరిగాయి. జిల్లాస్థాయి పోటీలు ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయని ఈ పోటీల నోడల్ ఆఫీసర్ అయిన ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్ నాయక్ తెలిపారు. సోమవారం సీనియర్స్ విభాగంలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఆయుష్ విభాగ సీనియర్ వైద్యులు డాక్టర్ భీమ్ నాథ్, డాక్టర్ భ్రమరాంబ, ఇతర అధికారులు కూడా ఈ పోటీలను పర్యవేక్షించారు.

# తర్లుపాడులో శ్రీ వేణుగోపాలస్వామి కౌలు భూముల బహిరంగ వేలం

### దేవాలయ భూములకు రక్షణ లేదా..? భూముల వేలం పాట రూ.1,38,900



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జూన్ 14)**

ఏండ్లతరబడి దేవాలయ భూములు అన్యక్రాంతం అవుతున్నప్పటికీ ఆలయఅధికారులు, ఆలయ అనువంశిక ధర్మకర్త ఎవరు పట్టించుకోవడం లేదని రైతులు వారి పై మూకుమ్మడిగా ఆగ్రహం వ్యక్తం చేసి సంఘటన మండల కేంద్రమైన తర్లుపాడు దేవాలయ ఆలయంలో భూముల వేలంపాట జరుగుతున్న సమయంలో చోటు చేసుకుంది. మండల కేంద్రమైన తర్లుపాడులో వేంచేసియున్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి కి సంబంధించిన భూముల కౌలు బహిరంగ వేలం స్థానిక ఆలయ ప్రాంగణంలో కార్యనిర్వణాధికారి కొప్పుల కోటిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బహిరంగ వేలంలో పాల్గొన్న రైతులు రూ.2,000లు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనడం జరిగింది. సర్వే నెంబర్ 212/3లో 3.20 సెంట్లు భూమి రూ.20,500కు, సర్వే నెంబర్ 213/1లో గల 3.42 సెంట్ల భూమిని 20,500కు, సర్వే నెంబర్ 339/1బి 2.29 సెంట్లు గల భూమికి రూ.10వేలు సర్వే నెంబర్ 256లో గల 8.80 సెంట్లు భూమికి రూ.47,500లు, సర్వే నెంబర్ 256/5.6లో 3.74 సెంట్ల భూమికి, రూ.21,000లు, సర్వే నెంబర్ 155/7 లో గల 0.40 సెంట్లు భూమికి రూ.2,700లు, సర్వే నెంబర్ 93/3లో గల 16.89 సెంట్ల భూమికి రూ.16,700లు, 201/7లో గల 7.03 సెంట్లు మొత్తం 45.77 సెంట్లు గల భూమిలో 38.74 సెంట్లు భూమికి మాత్రమే రైతులు పాడేందుకు ముందుకు వచ్చారు. మిగిలిన 7.03 ఎకరాల భూమిని ఎవరు పాడుకోలేదు. య38.74 సెంట్లు భూమికి మాత్రమే 1,38,900 రూపాయలు ఆలయ భూములకు వచ్చినట్లు ఆలయ ఈవో కొప్పులు కోటిరెడ్డి పాత్రికేయులకు తెలియజేయడం జరిగింది. భూముల వేలం జరిగే మధ్యలో దేవాదాయ భూములు అన్యక్రాంతం అవుతుంటే అధికారులు, ఆలయ ధర్మకర్త ఏం చేస్తున్నారని పాత్రికేయుల ఎదుట ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు భూములు వేలం వేసే సమయంలో రైతులు మొరపెట్టుకున్న నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన చెందారు. దేవాలయ భూములకు రక్షణ కల్పించలేని అధికారులు ధర్మకర్తలు ఎందుకని కొద్ది సేపు అరుపులు కేకలతో దద్దరిల్లే విధంగా వాగ్వివాదం జరిగింది. వెంటనే స్పందించిన ఆలయ ఈవో కొప్పుల కోటిరెడ్డి గతంలో జరిగిన వ్యవహారం తనకు తెలియదని, ప్రస్తుతం తాను కొత్తగా వచ్చాను ఇక భవిష్యత్తులో దేవాలయ భూములను అన్యక్రాంతం జరగకుండా సర్వే జరిపి దేవాలయ భూములను కాపాడేందుకు తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అందరికి హామీ ఇవ్వడం జరిగింది. దీంతో రైతులు శాంతించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కొప్పుల కోటిరెడ్డి, ఆలయ అనువంశిక ధర్మకర్త జవ్వాజి విజయ భాస్కరరావు, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, వి శ్రీధర్‌రెడ్డి, గ్రామ రైతులు గాలి గుండారెడ్డి, గాలి రంగారెడ్డి, తవణం రఘురాంరెడ్డి, కోలగట్ల కృష్ణారెడ్డి, ఈర్ల వెంకటయ్య, కోలగట్ల కాశీశ్వరరెడ్డి, గోసు నారాయణ, దొండేటి వెంకటేశ్వరరెడ్డి, కోటిరెడ్డి, గోసు వెంకటేశ్వర్లు, గోసు మల్లికార్జున, కాలంగి శ్రీనివాసులు, బాసాని గాలిరెడ్డి, వాడేల ప్రకాషరావు, కుందురు అల్లూరిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బీఎల్ఏ 1 గా బెల్లంకొండ విజయలక్ష్మి నియామకం



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 14)**

మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ బీఎల్ఏ 1 (బూత్ లెవల్ ఏజెంట్ 1)గా బెల్లంకొండ విజయలక్ష్మిని నియమిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆదివారం విజయవాడ రాష్ట్ర బిజెపి కార్యాలయంలో నియామకపత్రం అందజేశారు. బీఎల్ఏ1 అంటే దేశంలో గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలు అసెంబ్లీ నియోజకవర్గం కోసం ఎన్నికల కమిషన్‌తో సమన్వయం చేసుకోవడానికి ఆయా పార్టీల అధ్యక్షులు నియమించిన అధికారిక వ్యక్తి. బీఎల్ఏ1గా నియమింపబడిన వ్యక్తి తప్పనిసరిగా ఈఆర్వో (ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్), బీఎల్వో (బూత్ లెవెల్ ఆఫీసర్)తో నిరంతరం సమన్వయం చేసుకోవాలి. ఎన్నికల కమిషన్ నిర్వహించే అన్ని సమావేశాలు, ట్రైనింగ్ ప్రక్రియలో పాల్గొంటారు. ఎక్కడైనా ఎన్నికల అధికారి పక్షపాతంగా వ్యవహరించినా లేదా సమాచారంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైన వెంటనే ఆ విషయాన్ని జిల్లా, రాష్ట్ర సర్ టోలికి తెలియజేయాలి. బీఎల్ఏ1 సర్ ప్రక్రియ పై అవగాహన కలిగించడానికి బిఎల్ఏ 2 లకు నియోజకవర్గంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పనులు నిర్ణీత గడువులోగా పూర్తి అయ్యేలోగా చూడడం, తమ పార్టీల తరపున ఓటర్ల జాబితాలో ఓటర్లు మిగిలిపోకుండా కాకుండా చూసుకోవడం, దొంగ ఓట్ల సృష్టికి ప్రయత్నాలు జరగకుండా, ఎటువంటి అవకతవకలు లేకుండా చూడాలి. ప్రతి మండల పార్టీ అధ్యక్షులను సంప్రదించి బీఎల్ఏ2 నియామకాలను పూర్తి చేసి జాబితాను బీఎల్వో, ఈఆర్వోకు సమర్పించవలసి ఉంటుంది. బీఎల్ఏ ప్రక్రియలో బీఎల్ఏ1 తమ పార్టీ తరపున అసెంబ్లీ నియోజకవర్గంలో కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది.

# నేడు కందుకూరు డిఎస్పీ కార్యాలయ ఆవరణలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 14)**

కందుకూరు డిఎస్పీ కార్యాలయ ఆవరణలో ఈ నెల 15వ తేదీ (సోమవారం) ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించబడుతుందన్నారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో స్పష్టంగా రాసి అందజేయాలని సూచించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, వినతులను పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఐఐటీ ఫస్ట్ ఫేజ్ జనరల్ కేటగిరిలో 5 మంది ఎంపిక
















**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 14)**

ఐఐటీ ఫస్ట్ ఫేజ్ జనరల్ కేటగిరిలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మార్కాపురం విద్యార్థినులు 5 మంది ఎంపికయ్యారు. షేక్ ఫర్హానా, కె నవ్య, షేక్ రుక్సానాలు నూజివీడు క్యాంపస్ కు, బి మోక్షాయిణి ఇడుపులపాయ క్యాంపస్‌కు, సయ్యద్ సుహానా జాస్మిన్ ఒంగోలు క్యాంపస్‌కు ఎంపికవ్వడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి శ్రీదేవి తెలియజేశారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పాఠశాలకు వారి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఐఐటీకి ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు వి శ్రీదేవి, ఎస్ఎంసీ చైర్మన్ పఠాన్ ఖాన్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

# భక్త సులభుడు భగవంతుడు భాగవత ప్రచార సేవా సమితి అధ్యక్షులు ఎంవిఎస్ శాస్త్రి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 14)**

భగవంతుడు భక్త సులభు డని భాగవత ప్రచార సేవా సమితి అధ్యక్షులు ఎం వి ఎస్ శాస్త్రి పేర్కొన్నారు. ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చిన్మయ మిషన్ తోడ్పాటుతో ఆదివారం శ్రీగిరి దేవస్థానం గో క్షేత్ర భవన్ లో నిర్వహించిన శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులలో శాస్త్రి పాల్గొని భాగవతంలోని పలువురు భక్తుల గాథలను విద్యార్థులకు తెలియ చెప్పారు. భగవంతుడు తనను నమ్మిన భక్తుల హృదయాలలో సదా నివాసం ఉంటాడని తన భక్తుల కష్టాలను తీర్చి వారిని సంరక్షిస్తుంటాడని వివరించారు. బద్దెన మహాకవి రచించిన సుమతీ శతకంలోని సామాజిక సంబంధమైన పలు నీతి పద్యాల గురించి శాస్త్రి విద్యార్థులకు వివరించారు. శ్రిష్టి పద్మావతి విద్యార్థులకు గోవింద నామాలతో పాటు వేమన పద్యాలను భగవద్గీత హనుమాన్ చాలీసా శ్లోకాలను కంఠస్థం చేయించారు, చిన్మయ మిషన్ తోడ్పాటుతో ప్రతి ఆదివారం శ్రీగిరి గో క్షేత్ర భవన్ లో నిర్వహిస్తున్న శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి కోరారు.

# పాత డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలి







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 14)**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వవలసిన పి.ఆర్.సి, ఐ ఆర్, పాత డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్ మల్లేశ్వరరావు, చిన్నప్ప నాయుడు అన్నారు. నగరంలోని నాలుగో తరగతి ఉద్యోగస్తుల భవనంలో రాష్ట్రస్థాయి ఎగ్జిక్యూటివ్ కమిటీ, జిల్లా సర్వసభ సమావేశం నిర్వహించారు. ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఉద్యమకారాచరణకు పిలుపునిచ్చారని అందులో భాగంగా నాలుగో తరగతి ఉద్యోగుల ఉద్యమ కార్యాచరణను రూపొందించుతున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల అయినప్పటికీ పి ఆర్సి పెండింగ్ లో పెట్టారని ఐఆర్ కూడా విడుదల చేయలేదని పాత డీఏల గురించి పట్టించుకోవడంలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ఏపీ జేఏసీ అమరావతి ఇచ్చే ఉద్యమ పిలుపులో అందరూ భాగస్వాములు అవుతామని అన్నారు. జిల్లాలో నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘానికి సంబంధించిన ఎకరా పైచిలుక భూమి కబ్జాకు గురైందని కోర్ట్ ఆదేశాలు ఉన్నప్పటికీ ఎంతవరకు అప్పజెప్పలేదని, ఇంకా మా పైనే అట్రాసిటీ కేసులు పెట్టి బెదిరిస్తున్నారని, 10 సంవత్సరముల నుండి ఇప్పటికి వారి మీద పోరాడుతున్నానని వెంటనే జిల్లా అధికార యంత్రాంగం కబ్జా గురైన స్థలంలో ఉన్న అక్రమ కట్టడాలను తొలగించి ఆ స్థలాన్ని ఉద్యోగులకు అందించాలని నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్బయ్య సుబ్రహ్మణ్యం, రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఈ ఏడు భాగం సుబ్రహ్మణ్యం, ఈ మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## 18న కూటమి ప్రభుత్వం రెండేళ్ల పరిపాలన విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయండి





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 14)**

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పరిపాలన విజయోత్సవ ర్యాలీ ఈ నెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు నగరంలోని గుత్త వెంకటసుబ్బయ్య కళ్యాణ మండపంలో జరుగుతుందని తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోడీ ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అవన్నీ ప్రజలకు తెలియజేసేందుకు కార్యక్రమం చేపట్టామని అన్నారు. తిరుపతిలో ఈనెల 12వ తేదీన కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో చర్చ గోష్టి జరిగిందని అదే తరహాలో నియోజకవర్గ, పార్లమెంటరీ పార్టీ స్థాయిలో జరపాలని నిర్ణయించారని అన్నారు. అందులో భాగంగా ఈనెల 17వ తేదీన మార్కాపురం నియోజకవర్గంలోని వెలుగొండ ప్రాజెక్టు సంబంధించిన రైతులకు ప్రతి భూమికి మీరు అనే కార్యక్రమం జలహారతి జల ధార అనే కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామని, 18వ తేదీ జిల్లా కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ, అనంతరం సభ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటారని కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, టిడిపి జిల్లా ప్రధానకార్యదర్శి కొటారి నాగేశ్వరరావు, తంజావూరు శ్రీనివాసరావు మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా పురస్కార్ గ్రహీతలకు మాజీ మంత్రి శిద్దా చేతుల మీదుగా నగదు పురస్కారాలు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 14)**

ఒంగోలు ఫ్యాన్సీ గూడ్స్ అసోసియేషన్ హాల్‌లో ఆదివారం జరిగిన ఆంధ్రప్రదేశ్ ఆవోపా ప్రతిభ పురస్కార్ 2026 కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా చదువులలో రాణించి ఉత్తమ ఫలితాలు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులకు ఆవోపా సభ్యులతో కలసి శిద్దా రాఘవరావు చేతుల మీదుగా నగదు పురస్కాలు అందించి అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ ఆవోపా చేస్తున్న సేవలను కొనియాడారు. సమాజ సేవలో అంకిత భావంతో పని చేసే వారికి అండగా ఉంటానని తెలిపారు. ఆర్యవైశ్య విద్యార్థులు క్రమ శిక్షణతో రాణించి తల్లితండ్రులకు, సమాజానికి దేశానికి మంచి పేరు తేవాలని సూచించారు. నూతన ఆవోపా కార్యవర్గానికి తన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆవోపా గౌరవ ప్రెసిడెంట్ తడవర్తి రాంబాబు, వాసవి సత్ర సముదాయల అధ్యక్షులు దేవకీ వెంకటేశ్వర్లు, గ్రంధి బాల, సుగ్గ పద్మశ్రీ, మలిపెద్దు నాగేశ్వరావు, ఆరవీటి నిర్మల, రావిపూడి లక్ష్మి నారాయణ, చలువాది బదరి నారాయణ, కూరపాటి సత్యనారాయణ, ఆవోపా మహిళా సభ్యులు, పాల్గొన్నారు

## బద్వేల్లో అవోపా ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు





**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జూన్ 14)**

బద్వేలు ఆవోపా ఆధ్వర్యంలో ఆదివారం మెరిట్ అవార్డుల ప్రదానోత్సవం, ఉచిత హోమియో వైద్య శిబిరం, ఉచిత హోమియో మందుల పంపిణీ, ఆర్యవైశ్య వితంతువులు, వికలాంగులు, వృద్ధులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పాల్గొన్న వారందరికీ అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అవోపా అధ్యక్షుడు నూకల రెడ్డయ్య అధ్యక్షత వహించగా, కార్యదర్శి సి.వి. నాగేశ్వరరావు, కోశాధికారి తులసి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు అయ్యపు రమణయ్య, మాలేపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆవఫారంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమని, రాబోయే రోజులను ఈ కార్యక్రమాలను కొనసాగిస్తామని హిందూ సహకరించిన దాతలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు పైడిమర్రి సుబ్రహ్మణ్యం, సభ్యులు శ్రీరాములు, వెంకటరత్నం, వెంకటరమణ హాజరయ్యారు. మహిళా మండలి అధ్యక్షురాలు సుధారాణి, కార్యదర్శి, కోశాధికారి, గౌరవ సలహాదారులు ధనలక్ష్మి, రాష్ట్ర మహిళా మండలి వైస్ చైర్మన్ కొండపల్లి దేవి, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవత లలిత తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మెరిట్ అవార్డులకు ఆర్థిక సహాయం అందించిన దాతలను ఈ సందర్భంగా సన్మానించారు. అవార్డు గ్రహీతలు, పెన్షన్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం సామాజిక సేవా భావనకు నిదర్శనంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

## ఒత్తిడిని జయించేందుకు యోగా దోహదం డాక్టర్ మొర్రి పిచ్చయ్య



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 14)**

జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదివారం గిద్దలూరు పురపాలక సంఘ పరిధిలోని శాఖ గ్రంథాలయంలో బాల-బాలికలకు యోగ ఆసనాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్య హాజరై యోగా ఆసనాలు వల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని జయించేందుకు యోగా ఆసనాలు సర్వ రోగ నివారిణిగా ఎలాంటి ఖర్చు లేకుండా శరీరాన్ని, హృదయాన్ని నియంత్రించవచ్చని, నిత్యం బాల-బాలికలు 45 నిముషాలు పాటు యోగ సాధన చేయడం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ప్రసన్న కుమారి, గ్రంథాలయ అభివృద్ధి కమిటి అధ్యక్షులు రామిరెడ్డి, ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ఫరూఖ్, ఉపాధ్యాయురాలు స్వాతి, తదితరులు హాజరయ్యారు.

## ఐఐటి సీట్లు సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరేడు విద్యార్థులు




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 14)**

ఈ నెల 13న విడుదల చేసిన ఐఐటి ఫలితాల నందు కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కటారి శ్రీకన్య, ఆనోది చరణ్‌కు నూజివీడు, ఒంగోలు నందు సీట్లు కేటాయించబడ్డాయి. వారిని ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది, ఎస్ఎంసి సభ్యులు, తల్లిదండ్రులు అభినందించారు.

## రక్తదాతలు పెద్ద ఎత్తున ముందుకు రావడం అభినందనీయం

### జిఎంసి ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవాణి
### ఒంగోలు జిజిహెచ్‌లో ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం
### రక్తదానం చేసిన ఎంబిబిఎస్ విద్యార్థులు
### పలుమార్లు రక్తదానం చేసిన దాతలకు ఘన సన్మానం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 14)**

అరుదైన బ్లడ్ గ్రూపుల కొరతను అధిగమించి, బాధితులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవాణి పిలుపునిచ్చారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలు రిమ్స్, జిజిహెచ్ ఆవరణలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ శ్రీవాణి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాణాపాయంలో ఉన్న రోగులను కాపాడేందుకు బ్లడ్ బ్యాంక్‌లలో తగినంత రక్తం అందుబాటులో ఉండాలని, అందుకు రక్తదాతలు పెద్ద ఎత్తున ముందుకు రావడం ఎంతో సంతోషకరమైన విషయమని హర్షం వ్యక్తం చేశారు. సమాజంలో రక్తదానంపై మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు.

విద్యార్థుల రక్తదానం - దాతలకు సన్మానం :ఈ కార్యక్రమంలో భాగంగా జిజిహెచ్ ఆసుపత్రికి చెందిన పలువురు ఎంబిబిఎస్ విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ప్రాణాలు కాపాడేందుకు యువత చూపిన చొరవను ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవాణి, వైద్య బృందం ప్రత్యేకంగా అభినందించారు. అలాగే, సమాజంపై బాధ్యతతో ఇప్పటివరకు పలుమార్లు రక్తదానం చేసి ఎంతోమంది ప్రాణాలు కాపాడిన సీనియర్ రక్తదాతలను ఈ సందర్భంగా శాలువాలు కప్పి, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ ఏడుకొండలరావు, ఆసుపత్రికి చెందిన పలువురు సీనియర్ వైద్యులు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, వైద్య విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మొక్కు తీర్చిన దేవరపల్లి నేతలు
# ఎమ్మెల్యే ఏలూరికి ఘన స్వాగతం



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జూన్ 14)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అత్యధిక మెజారిటీతో విజయం సాధించాలని ఎన్నికల సమయంలో గ్రామదేవతలకు చేసిన మొక్కును దేవరపల్లి గ్రామస్తులు ఆదివారం ఘనంగా తీర్చుకున్నారు. గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు కొమ్మలపాటి సురేష్ కుటుంబ సభ్యులు నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తి, సంబరాల నడుమ సాగింది.గ్రామ ఆరాధ్య దేవతలైన శ్రీ అద్దంకమ్మ తల్లి, పోలేరమ్మ తల్లి ఆలయాల్లో ప్రత్యేక మహోత్సవాలు నిర్వహించగా, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొని అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, గ్రామాభివృద్ధి, రైతాంగ సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. మొక్కుబడి చెల్లింపు సందర్భంగా దేవరపల్లి గ్రామం పండుగ వాతావరణాన్ని తలపించింది. గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై భక్తిశ్రద్ధలతో కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మహిళలు సంప్రదాయ పద్ధతుల్లో బోనాలు, హారతులతో స్వాగతం పలకగా, యువకులు కోలాటం, తీన్మార్ నృత్యాలతో సందడి చేశారు. డప్పుల మోతలు, మంగళ వాయిద్యాల మధ్య ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ప్రజల ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం ఏర్పడటం, ఏలూరి సాంబశివరావు ఘన విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు. ఎన్నికల ముందు గ్రామదేవతలకు చేసిన మొక్కు నెరవేరడంతో సామూహికంగా మొక్కుబడి చెల్లించడం తమ ఆనవాయితీ అని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి గ్రామంలోని ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా నియోజకవర్గ అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రానికే రోల్ మోడల్ గా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు షేక్ శంషుద్దీన్,కొల్లా శ్రీనివాసరావు ,కోడూరి శేష బ్రహ్మచారి,ఆకుల శ్రీను, వెంకట స్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు కాపు రవిచంద్ర, కోరిటాల సురేష్ , గునుగుంట్ల నాగేశ్వరరావు, కొమ్మాలపాటి రామకృష్ణ, పుల్లెల సుబ్బారావు నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామమంతా ఒకే కుటుంబంలా కలిసి నిర్వహించిన ఈ మహోత్సవం దేవరపల్లిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.





## సరయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో కరేడు గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 14)

మండలంలోని కరేడు గ్రామంలో సరయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం నందు డాక్టర్ రాజేష్ ఉప్పిరెట్ల (జనరల్, డయాబెటిక్, ఎమర్జెన్సీ వైద్య నిపుణులు) పాల్గొని 70 మందికి పైగా రోగుల సమస్యలకు ఉచిత సలహాలు, సూచనలు అందజేశారు. ఈ వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ, పరీక్షలు నిర్వహించి వారికి తగిన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సుస్మిత జోరెపల్లి (కాన్పులు, గర్భకోశ వ్యాధి వైద్య నిపుణులు) మాట్లాడుతూ మా హాస్పిటల్ నందు అతి తక్కువ ఖర్చుతో గర్భసంచి ఆపరేషన్లు, పిల్లలు పుట్టకుండా ఆపరేషన్లు చేయడం జరుగుతుందని తెలియజేశారు. (పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ 10,000). ఈ ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేసినందుకు కరేడు గ్రామ ప్రజలకు మా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇదే విధంగా ప్రతి నెల మన మండలంలోని మారుమూల ప్రాంతాలలో కూడా ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని డాక్టర్ ఉప్పిరెట్ల రాజేష్ తెలియజేశారు.

## ఏపీజీఇఏ చీరాల తాలుకా నూతన కార్యవర్గం ఎంపిక



(షణ్ముఖ వెలుగు, చీరాల, జూన్ 14)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చీరాల తాలుకా నూతన కార్యవర్గం శనివారం ఎన్నికైంది.చీరాల మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఏపీజిఇఏ రాష్ట్ర అధ్యక్షులు కేఆర్. సూర్యనారాయణ మరియు ప్రధాన కార్యదర్శి కే.రమేష్ కుమార్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా ఏపీజీఇఏ బలోపేతానికి గాను నియమింపబడిన హడాక్ కమిటీ చైర్మన్ జి.వి వి రాఘవరెడ్డి మరియు కన్వీనర్ పి. శ్రీనివాసరావు సారధ్యంలో ఎలక్షన్ ఆఫీసర్లుగా సిహెచ్. ఎస్. దుర్గారావు మరియు అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ గా కె. అంజిబాబు వ్యవహరించిన పోలింగ్ నందు చీరాల యూనిట్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో ప్రెసిడెంట్ గా ఎర్రచర్ల డానియల్ ప్రసాద్, జెనరల్ సెక్రెటరీ దేవరకొండ దినేష్, ట్రెజర్ ఎమ్.గోపికృష్ణ, అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.సాయి శ్రీ చరణ్ ను ఎన్నకున్నారు. 1వ వైస్ ప్రెసిడెంట్ పి.సురేష్,2వ వైస్ ప్రెసిడెంట్ ఎ. ఝాన్సీ,3వ వైస్ ప్రెసిడెంట్ వి.శ్రీనివాసులు,4వవైస్ ప్రెసిడెంట్ పి. హర్షిత,5వ వైస్ ప్రెసిడెంట్ జె. సుధాకర్,6వ వైస్ ప్రెసిడెంట్ 6 ఎమ్.వి.సుబ్బారావు,1వ జాయింట్ సెక్రెటరీ ఎమ్.వెంకట రమణ,2వ జాయింట్ సెక్రెటరీ ఎల్.వెంకయమ్మ ,3వ జాయింట్ సెక్రెటరీ సిహెచ్. కామేష్,4వ జాయింట్ సెక్రెటరీ డి.ఆశోక్. 5వజాయింట్ సెక్రెటరీ టీ.స్వాతి లను నూతన కార్యవర్గంలో భాధ్యతలు స్వీకారించారు.నూతనంగా ఎన్నిక కాబడిన చీరాల తాలుకా కమిటీ ఉద్యోగ నాయకులకు, సభ్యులకు బాపట్ల జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అడాక్ కమిటీ చైర్మన్ జీవివి రాఘవ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

## లైంగిక దాడికి గురైన యానాది మహిళకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందించిన దళిత నేత నీలం నాగేంద్రరావు

### ఎస్పీ ఆదేశాల మేరకు యానాది మహిళ కేసు విచారణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 14)

లైంగిక దాడికి గురైన యానాది మహిళ జయంపు లక్ష్మీదేవికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రావు ఒంగోలు గవర్నమెంట్ హాస్పిటల్లో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ ఉలవపాడు మండలం తాటిచెట్లపాలెం అలాగే నెల్లూరు జిల్లా కోట, కావలి తదితర ప్రదేశాల నుండి యానాది కులానికి చెందిన వారిని తోటల్లో పనిచేయడానికి చీమకుర్తి మండలం తొర్రగుడిపాడు గ్రామానికి చెందిన బత్తుల సుబ్బారావు అను భూస్వామి పనికి తెచ్చుకున్నాడన్నారు. తమ వద్దకు వచ్చిన వలస కూలీలచే నిర్బంధంగా పనిచేయించుకోవడం, తగిన వేతనాలు ఇవ్వకపోవడం చేసిన పనికి కార్మిక చట్టం ప్రకారం జీతం ఇవ్వడన్నారు. మహిళలను ప్రలోభ పరచటం లొంగ తీసుకొని వారి కాపరాలు తీసి భార్యా,భర్తల మధ్య చిచ్చు పెట్టి భర్తలను కొట్టడం బత్తుల సుబ్బారావు అను ఫ్యూడలిస్ట్ శాడిజం అన్నారు. పోలీసులకు చెప్పినా బయటకు నా గురించి ఎవరికైనా చెప్పితే మీ అంతు తెలుస్తానని తిరిగి ఇళ్ళకి వెల్లరని వలస కూలీలైన యానాదులను బెదిరించేవాడు. అమాయకులైన యానాది మహిళలను చాలామందిని లొంగతీసుకొని లైంగిక దాడులు చేశాడన్నారు. ఆ క్రమంలోనే ముగ్గురు ఆడపిల్లలు ఉన్న జయంపు లక్ష్మీదేవి అను 22 సంవత్సరాల యానాది మహిళపై లైంగిక దాడి చేసి ఆమె భర్తను చంపుతామని బెదిరించారన్నారు. ఎట్టకేలకు బత్తుల సుబ్బారావు రాక్షస లైంగిక దాడి ఘటనలను తట్టుకోలేక బాధితులు ఒంగోలు వచ్చి జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారని దీంతో కల్పనా కుమారి స్పందించి తొర్రగుడిపాడు వెళ్లి బత్తుల సుబ్బారావుపై బాండెడ్ లేబర్ ను బత్తుల సుబ్బారావు కబంధహస్తాల నుండి తప్పించి వారి సొంత గ్రామాలకు పంపించిందన్నారు. తర్వాత జయంబు లక్ష్మీదేవిపై లైంగిక దాడికి పాల్పడిన బత్తుల సుబ్బారావుపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదయిందన్నారు. శనివారం ఒంగోలు గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి లక్ష్మీదేవి కుటుంబాన్ని పరామర్శించిన దళిత నేత నీలం నాగేంద్రావు. వారి కుటుంబ పరిస్థితులను చూసి ఆదివారం ఒంగోలు గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద లక్ష్మీదేవికి పదివేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాల సభ కన్వీనర్ మేడికొండ మురళి, మాదిగ పరిరక్షణ సమితి కన్వీనర్ పత్రా బంగారం తదితరులు ఉన్నారు. ప్రకాశంజిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు ఆదివారం బాధిత కుటుంబాన్ని చీమకుర్తి మండలం తొర్రగుడిపాడు గ్రామం తీసుకుని వెళ్లి లైంగిక దాడి జరిగిన ప్రదేశాన్ని సందర్శించి బాధితుల స్టేట్మెంట్లు రికార్డు చేసుకున్నారు.

## మహిళలు చట్టాల పై అవగాహన పెంచుకోవాలి

(షణ్ముఖ వెలుగు,కొరిశపాడు, జూన్ 14)

కొరిశపాడు మండల వెలుగు కార్యాలయంలో ఆదివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ మల్లికార్జునరావు, ఎస్ఐ సురేష్‌బాబు పాల్గొని మహిళల భద్రత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలు, రక్షణ చర్యలపై వివరించారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయం పొందేందుకు శక్తి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రతి మహిళ తమ మొబైల్ ఫోన్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. చిన్నారులపై లైంగిక వేధింపులు, దాడుల నివారణకు అమలులో ఉన్న పోక్సో చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలని, అలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన చట్టాలను తెలుసుకోవడం ద్వారా తమ హక్కులను పరిరక్షించుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.



## గిద్దలూరు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సేవా దృక్పథం





(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 14)

గిద్దలూరు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంజీవని అనాధాశ్ర నిర్వాకుడు రాజశేఖర్ అభ్యర్థన మేరకు రూ.3,000 లు అందించడం జరిగింది. గిద్దలూరు మానవా స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ బాడీ మీటింగ్ షరాఫ్ బజార్‌లోని వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గౌరవ అధ్యక్షులు గంజివీరయ్య, చైర్మన్ పాలుగుళ్ళ శివారెడ్డి ఆధ్వర్యంలో 2026-2027 సంవత్సరానికి నూతన కమిటీ ఏర్పాటు చేశారు. నూతన కమిటీ సభ్యులను అందరి ఆమోదంతో నిర్ణయించారు. ఈ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం తేదీని సెంట్రల్ కమిటీ, జిల్లా కమిటీ వారి వెసులుబాటును బట్టి నిర్ణయించడం జరుగుతుంది. చైర్మన్ పాలుగుళ్ల వెంకట శివారెడ్డి, కార్యవర్గ సభ్యులు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గిద్దలూరు శాఖ తెలిపారు.

# గొర్రెల కాపరుల పై దాడులకు నిరసనగా 15న ఒంగోలు కలెక్టర్ కార్యాలయం నందు ధర్నా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 14) ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గొర్రెల కాపరుల పై దాడులకు నిరసనగా 15వ తేదీ సోమవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం నందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు 139 బీసీ కులాలు జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. గత ఐదు రోజుల క్రితం ఈదుమూడి గ్రామంలో గొర్రెల కాపరుల పై విచక్షణారహితంగా దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధితుల పైనే తిరిగి కేసు పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలన్నారు. గత మూడు రోజుల క్రితం ఒంగోలుకు పక్కనే ఉన్న దశరథపాలెం నందు కూడా గొర్రెల కాపరి పై దాడి చేసి తిరిగి బాధితుడు పైనే అక్రమ కేసు పెట్టిన కమ్మ కులానికి చెందిన వ్యక్తి పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జరిగే ధర్నా కార్యక్రమానికి ప్రజాస్వామ్యవాదులు, వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాలు పాల్గొని ధర్నా జయప్రదం చేయవలసిందిగా శ్రీనివాసులు తెలిపారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయ గర్భగుడి నిర్మాణానికి రూ.6 లక్షలు విరాళం అందజేసిన పోతినేని శ్రీనివాసరావు







(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, జూన్ 14) మల్లవరం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ గర్భగుడి నిర్మాణానికి పెద్ద మనసుతో మద్దిపాడు మండలం సీనియర్ టిడిపి యువ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పియస్ఆర్), రూ.6 లక్షల విరాళం ఇవ్వడం జరిగింది. ఆ కాష్‌ను మల్లవరం ఆలయ చైర్మన్ మార్నేని రాఘవకి అందజేశారు. ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు సహాయాన్ని అందిస్తానని ముందుకు వచ్చిన పోతినేని శ్రీనివాసరావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎవరు ఏ సహాయం అడిగినా కాదనకుండా తన వంతు సహాయాన్ని అందించే వ్యక్తి పోతినేని శ్రీనివాసరావు అని కొనియాడారు. ఆ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు శ్రీనివాసరావు పై ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు. ఇంకా ఎవరైనా విరాళం అందించేందుకు ముందుకు రావాలని కోరారు.

# 18 నుండి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ద్వాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు

## జూన్ 18 నుండి 23 వరకు అంగరంగ వైభవంగా ఉత్సవాలు
## భక్తులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలి
## ఆలయ ఈవో కృష్ణయ్య, చైర్మన్ సుబ్బారెడ్డి పిలుపు









(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జూన్ 14)
వైఎస్ఆర్ కడప జిల్లాలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న బద్వేల్ పట్టణ నెల్లూరు రోడ్డులోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం ద్వాదశ వార్షిక బ్రహ్మోత్సవాలకు సర్వాంగ సుందరంగా సిద్ధమవుతోంది. ఈ నెల 18వ తేదీ గురువారం నుండి 23వ తేదీ మంగళవారం వరకు ఆరు రోజుల పాటు స్వామివారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ ఈవో ఏ. కృష్ణయ్య, ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఆరవ వెంకటసుబ్బారెడ్డి సంయుక్తంగా ప్రకటించారు. ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతిరోజు శాస్త్రోక్తంగా, వైభవంగా విశేష పూజలు, వాహన సేవలు నిర్వహించనున్నారు. జూన్ 18 (గురువారం) ఉదయం నవకలిక స్వపన అభిషేకం. సాయంత్రం విశ్వక్సేన ఆరాధన, పుణ్యావచనం, రక్షాబంధనం, మృత్యు గ్రహణం మరియు అంకురార్పణతో ఉత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది. జూన్ 19 (శుక్రవారం): ఉదయం ధ్వజారోహణం, కుంభ ప్రతిష్ట, అగ్ని ప్రతిష్ట, నిత్య హోమం. సాయంత్రం 6:00 గంటలకు: స్వామివారు శేష వాహనంపై భక్తులకు దర్శనమిస్తారు. జూన్ 20 (శనివారం): స్వామివారికి వైభవంగా 'ఎదురుకోళ్లు' కార్యక్రమం. జూన్ 21 (ఆదివారం –: ఉదయం చతుస్థానర్చన, మూలమూర్తి హోమం. ఉదయం 10:00 గంటలకు: భక్తజన సందోహం మధ్య శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవం అత్యంత కన్నులపండువగా జరుగుతుంది. సాయంత్రం 6:00 గంటలకు: స్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు అభయమిస్తారు. జూన్ 22 (సోమవారం): సాయంత్రం భక్తకోటి ఎంతగానో వేచి చూసే సుప్రసిద్ధ గరుడ వాహన సేవ (గ్రామోత్సవం) జరుగుతుంది. జూన్ 23 (మంగళవారం) ఉదయం మహా పూర్ణాహుతి, అనంతరం అశ్వ వాహన సేవ, తదుపరి పవిత్ర చక్రస్నానం. సాయంత్రం ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. రాత్రి వేళ స్వామివారికి కనుల పండగగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీ, దాతల సహకారంతో భారీగా అన్నప్రసాద వితరణ ఏర్పాట్లు చేసింది. శనివారం చంద్రకాంత ఈశ్వరయ్య ఉ కుటుంబ సభ్యులు (ఈశ్వర్ జ్యువెలర్స్) ఆధ్వర్యంలో అన్నదానం. ఆదివారం రామనబోయిన పుల్లయ్య సతీమణి కృష్ణమ్మ, కుమారుడు మురళి, సునీత కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ. సోమవారం (గరుడ సేవ రోజు) సాయంత్రం 4:00 గంటల నుండి గ్రామోత్సవం, కోలాటం ప్రదర్శనల వేళ వాయులేటి సూర్యనారాయణ సతీమణి లక్ష్మీదేవి కుటుంబ సభ్యుల సహకారంతో భక్తులకు ప్రత్యేక ప్రసాద వితరణ జరుగుతుంది.

**భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి**
**ఆలయ ఈఓ ఏ కృష్ణయ్య**

జూన్ 21న జరిగే స్వామివారి కళ్యాణోత్సవానికి భక్తులు భారీగా తరలిరావాలి. బద్వేల్ పరిసర ప్రాంతాల భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, క్యూలైన్లు, షామియానాలు ఏర్పాటు చేస్తున్నాం. స్వామివారిని దర్శించుకుని కృపకు పాత్రులు కావాలని కోరుతున్నాం.

**జిల్లాకే తలమానికంగా ఉత్సవాలు**
**ఆరవ వెంకటసుబ్బారెడ్డి (ట్రస్ట్ బోర్డ్ చైర్మన్)**

కడప జిల్లాలోనే బద్వేల్ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక విశిష్టత ఉంది. ఈ ద్వాదశ వార్షిక బ్రహ్మోత్సవాలను జిల్లా స్థాయిలోనే ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నాం. సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు భక్తులను అలరిస్తాయి.

**భక్తిశ్రద్ధలతో సేవించుకుందాం**
**ఎం రమేష్ శర్మ (ఆలయ ప్రధాన అర్చకులు)**

ప్రతి ఏటా లాగే ఈ సంవత్సరం కూడా శాస్త్రోక్తంగా శాస్త్ర నియమాల ప్రకారం పూజలు నిర్వహిస్తున్నాం. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో ఉత్సవాల్లో పాల్గొని, స్వామివారి దివ్య ఆశీస్సులు పొందాలని ఆశిస్తున్నాం.

**పర్యవేక్షణ :**

ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు దేవిరెడ్డి స్వప్న, మూర్తి రాజు, సౌజన్య, చిందుకూరి చంద్రశేఖర్, కనుమరుర్లపూటి శ్రీదేవి, తుడిమెల్ల వెంకటరమణ, ఆర్. కృష్ణమ్మ, ఇరువురి రాజన్న, వంకెల శ్రీనివాసులు మరియు ఆలయ సిబ్బంది అహర్నిశలు శ్రమిస్తున్నారు. భక్తులందరూ ఈ వేడుకల్లో పాల్గొనాల్సిందిగా ఆలయ వర్గాలు సాదరంగా ఆహ్వానిస్తున్నాయి.

# సత్యానికి ప్రతిరూపం "సైన్స్"

## శాస్త్ర ప్రచార ఉద్యమంలో జనవిజ్ఞాన వేదిక ప్రస్థానం 38 సంవత్సరాలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 14)
రాజు పారామెడికల్ కాలేజ్ ఆవరణలో జరిగిన శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం జన విజ్ఞాన వేదికలో భాగస్వాములుగా చేరండి అనే పోస్టర్‌ను జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి పి స్వరూప రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి పి స్వరూప రెడ్డి మాట్లాడుతూ ఆది కాలము నుండి ఆధునిక కాలం వరకు, వానరుడు నుండి నరుని వరకు, రాతి యుగము నుండి రాకెట్ యుగం వరకు, పూరి గుడిసె వాసి నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకు జరుగుతున్న పరిణామములో శాస్త్రము, శాస్త్రీయత, శాస్త్రీయ దృక్పథం, శాస్త్రీయ ఆలోచన ఉంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు అన్నారు. విశ్వం గురించి శోధించి తెలుసుకుంటున్నాం. మనిషి ఆయుర్దాయం పెరగడానికి కారణమైన జన్యువును గుర్తించగలిగాం. ఉపగ్రహాలను విజయవంతంగా అంతరిక్షంలోకి పంపుతున్నాం కానీ ఇంకా సమాజంలో అశాస్త్రీయ భావజాలం రాజ్యమేలుతూనే ఉంది. దీనికి కారణం సైన్స్ పాఠ్య గ్రంథాలలో పాఠ్యాంశంగా ఉంటున్నది తప్ప జీవన విధానంగా మారలేదు. శాస్త్రీయ ఫలితాలు సామాన్య ప్రజలకు చేరాలనే ఆలోచనతో అక్షరాస్యత, సారా వ్యతిరేక ఉద్యమము, కూల్ డ్రింక్స్ వ్యతిరేక ప్రచారం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, పిల్లల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచడానికి చెకుముకి సైన్స్ సంబరాల నిర్వహణ, చెకుముకి పత్రిక నిర్వహణ సమ్మర్ క్యాంపులు, సైన్స్ జాతాలు, మ్యాజిక్ ప్రదర్శనలు, ఉపాధ్యాయులకు శిక్షణ మొదలగు కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము. సమాజంలో తర్కించే తత్వాన్ని, పరిశీలించే గుణాన్ని , ఆలోచించే శక్తిని పెంపొందించడానికి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లా జనవిజ్ఞాన వేదిక మాజీ అధ్యక్షుడు మండ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ అనారోగ్యం ఉన్నచోట వైద్యంతో కూడిన శాస్త్ర చికిత్స ఎంత ముఖ్యమో, అజ్ఞానం ఉన్నచోట జ్ఞానముతో కూడిన శాస్త్రీయ ప్రభావం అంతే ముఖ్యమన్నారు. శాస్త్రీయ విజ్ఞానం అభివృద్ధి చెందే కొద్దీ మూఢనమ్మకాలు, అంధవిశ్వాసాలు పటాపంచలై శాస్త్రీయ భావాలు ప్రజల్లో ఏర్పడతాయని అన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఎ.విశ్వరూపం మాట్లాడుతూ సైన్స్ అంటే రసాయనాలు, పరిశోధనలే కాదు. సువిశాల సమాజం కూడా. మన చుట్టూ ఉన్న అనేక సమస్యలకు సైన్స్ తోనే పరిష్కారం అన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానము అభివృద్ధి చెందే కొద్దీ మూఢనమ్మకాలు, అందవిశ్వాసాలు పటాపంచలై శాస్త్రీయ భావాలు ప్రజల్లో ఏర్పడతాయని, సైన్స్ తగ్గిపోయే కొద్ది చాందస భావాలు ప్రభలుతాయని, హేతువాదము కనుమరుగు అవుతుందని, మానవత్వము మట్టి పాలవుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శి పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులలో సృజనాత్మకత, ఊహాశక్తిని పెంచేందుకు జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్, జనవిజ్ఞాన వేదిక నాయకులు కొండేటి రాజా, ప్రయివేట్ పాఠశాలల మాజీ అధ్యక్షులు కే రామిరెడ్డి, జనవిజ్ఞాన వేదిక నాయకులు వి శ్రీనివాసులు, టీవీ కృష్ణయ్య, వెంకటేశ్వరరావు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల చేయూతతో విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జూన్ 14)
విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలనే లక్ష్యంతో ప్రొఫెసర్ బడిపాటి చిన్నబాబు ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించారు. ప్రొఫెసర్ చిన్నబాబు వద్ద విద్యాభ్యాసం చేసిన పలువురు పూర్వ విద్యార్థులు తమ గురువు చూపిన మార్గంలో నడుస్తూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు సహాయం అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా యుబి బయోసైన్సెస్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రేమ్ సాయి ఒక విద్యార్థి విద్యకు అవసరమైన ఖర్చులను స్కాలర్‌షిప్ రూపంలో భరించేందుకు ముందుకు వచ్చారు. అలాగే తమ్మన సుబ్రహ్మణ్యేశ్వర రావు కూడా మరో విద్యార్థికి అవసరమైన విద్యా ఖర్చులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ప్రొఫెసర్ బడిపాటి చిన్నబాబు, విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత తమలాంటి అవసరంలో ఉన్నవారికి చేయూత అందించాలని సూచించారు. పూర్వ విద్యార్థులు చూపుతున్న ఈ సామాజిక బాధ్యతా భావం ఇతరులకు సైతం ఆదర్శంగా నిలుస్తుందని ఆయన తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడుతున్న దాతలను విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు స్థానికులు అభినందించారు. ఈ సహాయ సహకారాలు మరింత మంది విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఉన్నత లక్ష్యాల సాధనకు దోహదపడతాయని వారు పేర్కొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com